

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 26 మార్చి 2025 పేజీలు 10


# డ్రైనేజీ వ్యవస్థపై చర్చ

## వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష : శాసనసభ్యులు సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నందు డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ముఖ్యంగా డ్రైన్స్ లెవెల్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఒక డ్రాయింగ్ రూపంలో నివేదిక ఇవ్వాలని కోరారు.దానిలో భాగంగా ఈ రోజు వారీ క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులు మరియు బస్తీవాసులతో సమావేశం నిర్వహించారు .దానిలో భాగంగా డ్రైన్స్ లెవెల్స్ మీద మరియు ఏ డ్రైన్ లైన్స్ ఎక్కడెక్కడ కలుస్తున్నాయో విషయం మీద అరా తీయడం జరిగింది.ముఖ్యంగా అట్టి బస్తీలో ఉన్న పశువుల దొడ్డి దగ్గర నుంచి క్రింద వరకు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయాలని సూచించారు.అలాగే మిగతా గల్లీల లెవెల్స్ కూడా ఒకవైపు పశువుల దొడ్డి వైపు మిగతా క్రింద కలుస్తున్నాయని తెలిపారు.కావున మెయిన్ లైన్ మొదటగా వేయించడం జరుగుతుంది అని తెలిపా రు.దాదావు 140 రన్నింగ్ మీటర్స్ వరకు ఒక ఫీట్ డయా వేయించడం జరుగుతుంది అని తెలిపారు.తద్వారా మురుగునీటి సమస్యలు తీరుతా యి అని తెలిపారు.అనంతరం మిగతా గల్లీలలో కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి,శ్రీనివాస్,నాయకులు చేగొని విఠల్ గౌడ్,సుంకోజు కృష్ణమాచారి,గోరిగే శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో

# రాణించాలి

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎల్బి నగర్,మేజర్న్యూస్ ; మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి ,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురంలోని వాసవీ ఆధ్యాత్మిక కేంద్రంలో వాసవీకాలనీ అష్టలక్ష్మి మహిళా మండలి రజతోత్సవాలకు ఎమ్మెల్సీ బొగ్గారవు దయానం ద్ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కె.సుజాత గుప్త తో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా మండలికి తన సహాయ సహకారాలు ఉంటా యన్నారు. దాదావు 25 సంవత్సరాల నుండి మహిళా మండలి నడిపించడం గొప్ప విషయం అన్నారు. దాదావు 300 మంది సభ్యత్వం గల ఈ మహిళ మండలి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రాధా ధీరజ్ రెడ్డి, రంగా నరసింహ గుప్త, వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త , మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి అరవింద్ శర్మ, అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యలకొండ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్నా రాయణ, పెంబర్తి శ్రీనివాస్, కాలనీ ప్రతినిధి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అరుణ, కోశాధికారి మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని ప్రభుత్వం చిత్తశుద్ధిగా నెరవేరుస్తూ వస్తోందని ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యువ వికాసం పథకాన్ని ప్రారంభించారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం వల్ల యువతకు ఉపాధి మార్గాలు పెరిగాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారని 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో

మిగతా 2లో

# హైదరాబాద్‌ను ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలి



### కమిషన్ స్పెషల్ మానిటర్ డా. యోగేష్ దూబే

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించి హైదరాబాద్‌ను దేశంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలని జాతీయ మానవ హక్కుల కమీషన్ స్పెషల్ మానిటర్ డా. యోగేష్ దూబే అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా,శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ,ఉపాధి కల్పన,లీడ్ బ్యాంక్,ఏస్సీ,ఏస్టీ,బి.సి. అధికారులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,

మిగతా 2లో

# హైదరాబాద్‌ను ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలి



**మొదటి పేజీ తరువాయి :**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జావిద్ అఖ్తర్‌లతోకల్సి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు,దివ్యాంగులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని,హైదరాబాద్ జిల్లా సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని,జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తంచేశారు. హైదరాబాద్‌ను దేశంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటలో ఉపాధి కల్పనా శాఖ ముఖ్య భూమికను పోషిస్తుందన్నారు. యువతకు శిక్షణ కల్పించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలద్వారా జాబ్ మేళాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలు కల్పించాలని,బ్యాంక్‌లు ముద్ర,పి.ఎం. ఈజిపి.,స్టాండప్ ఇండియా పథకంద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందించి ఆర్థిక చేయూతను కల్పించాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల ప్రతిభను అభినందిస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,కార్మిక శాఖ ద్వారా ప్రతి ఒక్కరికి జాబ్ కార్డుల సౌకర్యం కల్పించి తగిన లబ్దిని చేకూరేవిధంగా ప్రత్యేక కృషి చేయాలన్నారు. వలస కూలీలకు ఉపాధి కల్పించి,సంరక్షణ దిశగా భరోసా,సఖి కేంద్రాలద్వారా వారి సమస్యలను సంబంధించిన కేసులమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. మహిళలు,వృద్ధులు ,దివ్యాంగులకు తగిన అవగామన కల్పిస్తూ వారి సమస్యలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి పరిష్కరాలు చూపాలని,వృద్ధాప్య కార్డులు జారీ చేయాలని,వారికి సంబంధించిన కేసునలు సత్వరమే పరిష్కరించాలన్నారు. చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో సూచనల బాక్సులను పెట్టి,సఖీ కేంద్రాలను సందర్శించాలని,వివిధ శాఖలద్వారా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పినపై వివరాలను అడిగితెలుసుకుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు, ఏల్డీఎం సుబ్రమణ్యం, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి జి. ఆశన్న,డిసి.పి. లావణ్య నాయక్,వయో వృద్ధుల శాఖ ఏ.డి. రాజేందర్,ఉపాధి కల్పన అధికారి ఏ. వందన,కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్,డి.సి.పి.ఓ. శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తాల జలంధర్ గౌడ్‌కు టిబిఆర్ ఐకాన్ అవార్డు

## ఒక్కొక్క ఇంటికి రెండు మొక్కలు కచ్చితంగా ఉండాలి – మక్తాల జలంధర్ గౌడ్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ప్రముఖ సంఘ సేవకుడు మక్తాల జలంధర్ గౌడ్ కు టిబిఆర్ ఐకాన్ అవార్డు లభించింది. ఆనంద్ బాగ్ లోని సమతా గోపాల్ కళానిలయంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ (టిబిఆర్) వ్యవస్థాపకులు డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, ప్రముఖ సినీ నటుడు డాక్టర్ బాలిరెడ్డి పృథ్వీరాజ్ చేతుల మీదుగా ఈ అవార్డును జలంధర్ గౌడ్ అందుకున్నారు. గత 15 సంవత్సరాలుగా భారీ జాతీయ పతాకంతో ర్యాలీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందింస్తున్నందుకు, మొక్కలను పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని ప్రచారం చేస్తున్నందుకుగాను జలంధర్ గౌడ్ కు ఈ అవార్డు లభించింది. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి పలు సంస్థలు గతంలో ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డు, స్వచ్ఛ వారియర్, సేవారత్న వంటి పలు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జలంధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డులు తనపై మరింత బాధ్యతలను పెంచుతున్నాయని, పర్యావరణాన్ని కాపాడడానికి మరింత కృాఎషి చేస్తానన్నారు. ఇటీవల ఓ ప్రముఖ పత్రికలో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవాలంటే గంటకు 5000 రూపాయలు అవుతుందని ఓ కథనాన్ని చూశానని అది తనను ఎంతగానో ఆలోచింపజేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ... ప్రభుత్వాలు పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి నిర్మాణ




అనుమతులు ఇచ్చేటప్పుడు ఆ ఇంటికి తప్పకుండా రెండు మొక్కలను నాటి సంరక్షించే విధంగా, అలాగే ఇంకుడు గుంతలు ఏర్పాటును కఠిన తరం చేసే విధంగా చట్టాలను రూపొందించి కఠినంగా అమలుపరిచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ చట్టాలను కఠినంగా అమలుపరచకపోతే భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి, నీరు లభించడం దుర్లభం అన్నారు.

# కబ్జాకు గురైన స్థలాన్ని గుర్తించిన అధికారులు

హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివగంగా కాలనీలో కబ్జాకు గురైన స్థలాన్ని అధికారులు గుర్తించారు. అధికారులు, కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి వచ్చే మెయిన్ రోడ్డును ఆనుకుని శివం హిల్స్ కాలనీకి చెందిన బద్దం చంద్రారెడ్డి కాలనీ పార్కును కబ్జా చేసిన విషయమై స్థానికులు జీహెచ్ ఎంసీ ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం మున్సిపల్ అధికారులు ఏసీపీ శ్యాంసన్, టీపీవో అక్బర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. దీంతో స్థలం కబ్జాకు గురైనట్లు గుర్తించారు. కబ్జా స్థలాన్ని గుర్తించి స్వాధీనపర్చుకుని ప్రహరీ నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.



# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మత సామరస్యానికి ప్రతీకగా నిలించిందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన దవాత్– ఏ – ఇఫ్తార్ విందులో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మానవతా విలువలతో మనిషి మహోన్న తుడి గా మారాలన్నదే ఉపవా సాల ముఖ్యో ద్దేశ్యమని ఆయన అన్నారు.పవిత్ర రం జాన్ మాసంలో ఉప వాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, ఖాసీం, లియాకత్, శ్రీనివాస్ చౌదరి,తిరుపతి,అబ్దుల్ మోయిజ్,అమీర్,మహమ్మద్, ఖాదర్ ,కరీం, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**ఈ రుణాలు మంజూరు చేయనున్నారన్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. నియోజకవర్గంలో దాదాపు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.

**దరఖాస్తుకు కావలసిన**

1. ఆధార్ 2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులముల వారికి ) 3. పాన్ కార్డు (తప్పనిసరి కాదు) 4. ఫోటో 5. లబ్ధిదారుడి ఫోన్ నెంబర్ 6. బ్యాంకు బుక్ ముఖ్య సూచన : ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒక్కరికి మాత్రమే అవకాశం కలదు.

# బాలుడి ప్రాణం తీసిన వేడి నీళ్ల బకెట్

## బాలుడి మృతితో కుటుంబంలో విషాదం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కరెంట్ హీటర్ పెట్టిన వేడి నీటి బకెట్‌లో పడిన 4నెలల బాలుడు మృత్యువాత పడ్డాడు. ఈసంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో మంగళవారం వెలుగుచూసింది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... .జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ మార్కెట్ వీధికి చెందిన కాటి నర్సింహ సుమలతలకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోసించుకుంటున్నారు. కూతురు పిల్లలను చూసేందుకు తల్లి పుల్లమ్మ ఊరి నుంచి బాలాజినగర్‌లో నివాసం ఉంటున్న సుమలత ఇంటికి వచ్చింది. ఈనెల 23న ఉదయం 10 30 గంటల సమయంలో కాటి నర్సింహ ఇంటికి సమీపంలో ఉంటున్న సోదరుడు కాటి సాయి ఇంటికి పుల్లమ్మ తన చిన్న మనమడైన (కూతురు కుమారుడు) బన్నీ(4)ని తీసుకుని వెళ్లింది. బన్నీని ఇంటిలో దించి ఆమె సాయి కుటుంబ సభ్యులతో మాట్లాడుతుంది. ఆడుకుంటు వెళ్లిన బన్నీ స్నానానికి హీటర్‌తో వేడి చేసిన బకెట్‌లో ప్రమాదవశాత్తు పడిపోయాడు. తీవ్ర గాయాలతో రోదిస్తున్న బన్నీని వెంటనే సమీపంలోని మినాక్షి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. పూర్తిగా శరీరం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడని వైద్యులు తెలిపారు. ఈమేరకు బాలుడి తండ్రి నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుమారుడు మృతి చెందడంతో ఆకుటుంబంలో విషాదం నింపింది.

## ప్రాస్టిట్యూషన్ రాకెట్‌ను ఛేదించిన నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్స్ టాస్క్‌ఫోర్స్ సెంట్రల్ జోన్ టీమ్,ఖైరతాబాద్ పోలీసుల బృందంకల్సి ప్రాస్టిట్యూషన్ రాకెట్‌ను ఛేధించి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,ఓ బాధిత మహిళాను రక్షించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... లక్డికాపూల్‌లోని ది సెంట్ హోటల్‌లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన కార్తిక్ దాస్(29),సమీర్ మైతీ(35)లుకల్సి బ్రోతల్ ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తూ ఆన్‌లైన్,వాట్సాప్‌ను ఉపయోగించి,కస్టమర్లను ఆకర్షించేందుకుగాను ఓ మహిళాను అడ్డంపెట్టుకుని బ్రోతల్ రాకెట్‌ను ప్రారంభించి,అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుంటున్నారు. కస్టమర్లకు ప్రాస్టిట్యూషన్ దందాను నడుపుతున్నారు. రూమ్ నెంబర్‌ను,కలిసే ప్రదేశాలను తప్పుగా చూయించి,వారిని నిండా మోసగిస్తు తప్పించుకుని తిరుగుతున్నారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు,ఖైరతాబాద్ పోలీసులతోకల్సి హోటల్‌మీద దాడిచేసి, ఇద్దరు ప్రాస్టిట్యూషన్ నిర్వాహకులను అరెస్టుచేసి,ఓ బాధిత మహిళాను ,వారినుంచి రక్షించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.తోపాటు ఖైరతాబాద్ పోలీసులు పాల్గొన్నారు.

# గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల విద్యా అధ్యయన పర్యటన

## ఆగ్రా,జైపూర్, జైసల్మేర్, జోధ్ పూర్, ఢిల్లీలను సందర్శించి, మనదేశ నిర్మాణ వారసత్వ పరిశీలన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడవ ఏడాది విద్యార్థులు రెండు వారాల పాటు ఉత్తర భారతదేశంలో విద్యా అధ్యయన పర్యటనను చేశారు హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంగణాల ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అధ్యాపకులతో కలిసి ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్ పూర్, ఢిల్లీ వంటి చారిత్రాత్మక నగరాలను పర్యటించి, భారతదేశ గొప్ప నిర్మాణ వారసత్వాన్ని లోతుగా పరిశీలించారు. ఈ విషయాన్ని ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. జాగ్రత్తగా రూపొందించిన ఈ పర్యటన విద్యార్థుల కు మొఘల్ వైభవం నుంచి రాజపుత్ క్లిష్టత, సమకాలీన ఆవిష్కరణల వరకు విభిన్న శ్రేణి నిర్మాణ శైలులను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించి ంది. ఈ పర్యటనలో ముఖ్యమైన అంశం, జైపూర్ లోని అయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో విద్యా మార్పిడి. అక్కడి విద్యార్థు లతో ఆలోచనలను రేకెత్తించే చర్చ లు, సహకార అభ్యాస ంలో పాల్గొని, అంతర్- సంస్థాగత జ్ఞాన భాగస్వా మ్యాన్ని పెంపొం దించుకున్నారు. ఆ తరువాత, జైసల్మేర్ లోని రాజకుమారి రత్నవతి బాలికల పాఠశాల సందర్శన అద్భుతమైన అనుభవాలలో ఒకటి. ఇది స్థిరమైన నిర్మాణ శైలికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. స్థానిక బాలికలను విద్య ద్వారా శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఈ సంస్థ, పర్యావరణ స్పృహతో కూడిన డిజైన్ యొక్క పరివర్తన ప్రభావాన్ని చూపడమే గాక, సామాజిక మార్పును నడిపించడంలో వాస్తు శిల్పం పాత్రను విశదీకరిస్తోంది. తరగతి గది అభ్యాసానికి మించి, ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు సాంప్రదాయ, ఆధునిక నిర్మాణ పద్ధతులపై సమగ్ర దృక్పథాన్ని అందించింది. సమకాలీన అనువర్తనాలతో చారిత్మక అంతర్దృష్టులను అనుసంధా నించడం ద్వారా, ఈ ప్రయాణం వారి విద్యా కార్యకలాపాలను సుసంపన్నం చేసింది. సంస్కృతి, సమాజాలపై వాస్తుశిల్పం యొక్క లోతైన ప్రభావం పట్ల వారిలో ఆలోచనలను రేకెత్తించింది. ఈ స్వీయ పరిశీలానుభవం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క ఆచరణాత్మక అభ్యాసం, విశ్వశ్రేణి అవగాహనలపై దాని నిబద్ధతను చాటి చెబుతోంది. జ్ఞాన దృష్టితో భవిష్యత్తును రూపొందించే, ముందు చూపుతో యోచించే వాస్తుశిల్పులుగా మారడానికి విద్యార్థులను సిద్ధం చేస్తోంది.



# రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డ్ నిబంధనను తొలగించాలి

## ● నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




కాప్రా: మేజర్ న్యూస్, రాష్ట్రంలోని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం పేరుతో నిరుద్యోగ యువకులనుదగా చేస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు విమర్శించారు. హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో వారు ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తుకు రేషన్ కార్డు అనుసంధానం తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించిండం దారుణం అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రేషన్ కార్డులు జారీ చేయలేదని గుర్తుచేశారు. గత 11 సంవత్సరాలగా యువకులకు రేషన్ కార్డులో పేరు కూడా లేదని, ఇలాంటి తరుణంలో యువత ఎలా దరఖాస్తులు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువకుల గురించి ప్రభుత్వం స్పష్టం వైఖరి కనబర్చాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులు, రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవ కేంద్రాలకు వెళ్తే,ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియలో గత ప్రభుత్వం లో దరఖాస్తు మూలంగా రిజెక్ట్ అవుతున్నాయని అన్నారు. కేవలం పాలకులు మాటల గారడీతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. కేటాయింపులు వేరు... నిధుల మంజూరు వేరు అనేలా వ్యవహరించిన పాలకుల తీరు సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మన యువత పాత్ర, త్యాగాలు మరువలేనివని,ఇప్పటికైనా రేషన్ కార్డు లేకున్నా రాజీవ్ యువ వికాస్ పథక దరఖాస్తుకు అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు నిర్మించుకుందాం - నీటి వృధాను అరికడదాం

## జలమండలి సౌజన్యంతో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల దినోత్సవ కార్యక్రమం - పొదుపుపై అవగాహన

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి వారి సౌజన్యంతో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపో లో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్.ఎమ్.ఓ శంకర్ మాట్లాడుతూ నీటిని, ఇతర ఇంధన వనరుల వృథా అరికట్టడంలో ప్రతి కార్మికుడు బాధ్యత వహిస్తు నీటి సంరక్షణ చర్యలు చేపట్టే విధంగా చూడాలన్నారు. ఇతర నివాస గృహాల వారికి తెలియజేసి ప్రతి ఇంట ఇంకుడు గుంత ఉండేటట్లు తెలియజెప్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డిపో 1 మేనేజర్ విజయ్కుమార్ మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బంది వారి వారి ఇండ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి వృధాను అరికట్టాటలని సూచించారు. వాటి ప్రతి ఫలం ప్రస్తుత, భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్కుమార్ మాట్లాడుతూ గ్రీన్ హౌజ్ గసెస్ వల్ల మంచు పర్వతాలు కరిగి మానవాళికి నష్టం వాటిల్లడముతో పాటు నీటి భూగర్భ జలాలుగా మార్చడానికి భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే నీటి సంరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని కోరారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రజలలో చైతన్యం నింపి సహజ వనరుల సంరక్షణ చేయడమే తమ ఉద్దేశ్యం అని సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ ఎస్. నాగబ్రహ్మాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసి నీటి సంరక్షణ దాని వృధా అరికట్టడంలో భాగంగా వారికి అవగాహన కల్పించడమే తమ సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో జల ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ ఎస్. నాగబ్రహ్మాచారి, డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, ఫైర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.




# అసెంబ్లీ సందర్శనకు తరలిన విద్యార్థులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని వంద మంది విద్యార్థులు మంగళవారం తెలంగాణ శాసనసభను సందర్శించారు. వీరు అక్కడికి వెళ్ళేందుకు వీలుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ సందర్శనకు బయలుదేరిన విద్యార్థులకు, మల్కాజిగిరి చౌరస్తాలో డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు సెండ్ ఆఫ్ చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జె.ఏ.సి వెంకన్న, మేకల రాముయాదవ్,వాసగొని శ్రీనివాస్ గౌడ్, చిన్నయాదవ్, ఉపేందర్, బైరు అనిల్,సతీష్, సంతోష్ గుప్తా, నర్సింగ్, వాసు, శ్రీధర్, మారుతి తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 4 నుండి ఇండియా ఆర్ట్ ఫెస్టివల్..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్(ఐఏఎఫ్) -ఏప్రిల్ 4నుండి 6వరకు కింగ్స్ క్రౌన్ కన్వెన్షన్ (రెతిబౌలి పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్వే పిల్లర్ 68 దగ్గర) నిర్వహిస్తున్నారు. 25 ఆర్ట్ గ్యాలరీలతో 50మంది దిగ్గజ కళాకారులతో 200మంది యువ ఔత్సాహిక కళాకారులు ఈ ప్రదర్శనల్లో పాల్గొంటారు. 3500వైవిధ్యమైన పెయింటింగ్స్,పలు శిల్పాలు అందుబాటులో ఉంటాయి. న్యూఢిల్లీ , బెంగుళూరు, ముంబై నగరాల్లో ఇప్పటివరకు 2011నుండి 30 ఆర్ట్ ఎడిషన్లు విజయవంతంగా నిర్వహించారు. ఈ ఫెస్టివల్ డైరెక్టర్ రాజేందర్ ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో ఈ వివరాలు తెలిపారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుల ప్రదానం కోసం దరఖాస్తుల స్వీకరణ-సహాయ సంచాలకులు వి.ఇందిర.

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆగస్టు,7వ తేది,2025 [illegible] పురస్కరించుకుని,శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుల ప్రధానం చేయుటకుగాను తగిన అర్హత కలిగిన కళాకారులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చేనేత,జౌళి శాఖ హైదరాబాద్ జిల్లా సహాయ సంచాలకులు వి. ఇందిర ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన చేనేత కళాకారులు 31డిసెంబర్,2024 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి,10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైన ర్లు 31డిసెంబర్,2024నాటికి 25 సంవత్సరాలు నిండి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఏప్రిల్,15వ తేదిలోగా సహాయ సంచాలకులు,చేనేత,జౌళి శాఖ,హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA

O.S.No. 149 OF 2025

Between:
Smt. Billa Sravanthi and Others ...Plaintiffs
Vs
The Commissioner, GHMC, and another ...Defendants

NOTICE

To whomsoever it may concern, the above named Plaintiffs filed the above Suit to declare them asabsolute owner and possessor of suit schedule property and also to declare them as legal heirs of deceased Billa Vamshi Krishna who died on 15-09-2024. The above said suit stands posted to 22-04-2025for objections if any.

In case anybody has got any objection in the above matter, they may appear at 10.30 A.M on 22-04-2025in the above mentioned Court either in person or through an authorized representative or an Advocate with their objections if any.

(BY ORDER OF THE COURT)
SRINIVAS CHERUFKU
Advocate
1st Floor, Satyapratap Nilayam
H.No.1-7-59, Plot.No.82, Satyapratap Nilayam,Chaitanyapuri, Dilshuknagar, Hyd-60,
Counsel for Plaintiffs

# ఎప్పుడు ఎక్కడా లేదు....ఈ సెహరీ భోజనం విందు

**• నిత్యం వందల మందికి సహెరీ ఏర్పాటు • డీహైడ్రేషన్ కాకుండా రూహాఫ్జా, మంజిగ పంపిణీ • ముస్లీం కుటుంబాల్లో ఆనందం**






ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ముస్లీం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమై నేటికి 24 రోజులు గడిచాయి. మనతో అయినంత వరకు ప్రజలకు సేవచేయలన్న తలంపుతో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సైట్ -1 లో గల తన ఇంటి ముందు రొజా మాసం 30 రోజులు నిత్యం 4.30 గంటలకు 500 మందికి పైగా సహెరీ భోజనం సౌకర్యం కల్పిస్తుండం డివిజన్ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల బస్తీల ముస్లీం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం సహెరీ అనంతరం బాబా మాట్లాడుతూ ప్రారంభం నాటి నుండి చివరి రోజు వరకు గత 10 సంత్సరాలుగా ప్రతీ రోజు ముస్లీం సోదరులకు సహరీ భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపుతూ ఒక్క రోజు వెజ్ భోజనం, ఒక్క రోజు చికెన్‌తో సహెరీ ఏర్పాటు చేయడం, ఎండలు ముదురుతున్న కారణంగా ఎవ్వరికీ ఎలాంటి డీహైడ్రేషన్ సమస్యలు ఎదురుకాకుండా రూహాఫ్జా, మజ్జిక పంపిణీ చేస్తునట్లు బాబా తెలిపారు. అనంతరం కులమతాలకతీతంగా తమ వద్దకు వస్తున్న పేద వారికి బాబా సతీమణి హబీబా సుల్తాన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, షేక్ వలి, కృష్ణ , జీవన్ నాయక్, పలు బస్తీల నేతలు, పెద్ద సంఖ్యలో ముస్లీములు, కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**• ఇవ్వకుంటే ఆమరణ దీక్షకు సిద్ధం • తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి తగ్గలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలందరూ త్రీవ నిరుత్సాహములో ఉన్నారని తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్ ఉక్కుల అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రావాలని ఎంతో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ పదవులు నామినేట్ పదవులు రాక మరియు జిల్లాలోని ప్రజలందరూ జిల్లా అభివృా ఎద్ధి నోచుకోలేదని చాలా ఆందోళన చెందుతున్నారు .రంగారెడ్డి జిల్లా అభివృాఎద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానీ కోరారు.జిల్లా కు మంత్రి పదవులు లేకుంటే రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎన్నికలో ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రతి నాయకుడు కార్యకర్తలు ఆందోళనలో ఉన్నారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ కు గుండె కాయ లాంటి రంగారెడ్డి జిల్లాకు ఇప్పటి వరకు మంత్రి లేకపోవడం కూడ పార్టీ క్యాడర్ను నిరుత్సహానికి గురించేస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలిచిన ఏకైక వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ సందర్భంగా తీపి కబురు చెప్పాలని కోరుతున్నామన్నారు. జిల్లా మంత్రి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి ఒకరికి అండగా ఉండి వారిని సర్పంచులుగా, ఏంపిటిసి లుగా, జెడ్పిటిసులుగా గెలిపించుకోవడానికి వెన్ను దండిగా ఉండి కృాఎషి చేస్తామన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సైనికులలో ఆనందాన్ని చూడాలన్నారు.

## చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీరుస్తాయి : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చలివేంద్రాలు వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీరుస్తాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళ వారం వినాయక నగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమాత ఆలయం సమీపంలో కాంగ్రెస్ నాయకుడు ధర్మేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, పంజా శ్రీనివాస్ యాదవ్, బాలరా జుయాదవ్, నాగమయ్య, ఆశ, సంపత్ యాదవ్, భాను ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో బిజేపీ వికాసం
## తెలంగాణ కమల దళం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ లో బి జే పి వికాసాన్ని సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ షేక్ హసీన 120 పేజీల వుస్తకంగా తీసుకువచ్చారు .తెల ంగాణ ఆవిర్భావ నేపథ్యం జనస ంఘ ,బిజేపీ పార్టీల ఏర్పాటు , బి జే పీ వురోగతి ఎన్నికల్లో విజయాలు ,ఎమ్మె ల్యేలు,ఎంపీ లుగా గెలిచిన నేతల వివరాలు నేపథ్యాలు ..ఇవన్నీ ఈ వుస్తకంలో ఉన్నాయి.కేవలం బి జే పీ వివరాలతో సరిపెట్టక ఈ చిన్న వుస్తకంలో ఉమ్మడి ఏపీ లో రాజకీయ పార్టీల విజయాలను హసీనా పొందు పరిచారు.ఇది చరిత్ర.కల్పితాలు లేవు.ఒక డాక్యుమెంట్ గా రాశారు.ఇరు రాష్ట్రాలకు ఉపయుక్తంగా విలువైన సమాచారాన్ని హసీనా అందించారు.క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న నేతలకు ముఖ్యంగా బీ జే పీ కార్యకర్తలకు నేతలకు ఇది హ్యాండ్ బుక్ గా పనిచేస్తుంది!

## అంబేద్కర్‌ను అవమానించిన గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. ప్రో. డా. పబ్బతి శ్రీకృష్ణ.**



సైఫాబాద్/ మేజర్ న్యూస్ : జి ఎహ్ఎంసి, కార్యాలఆవరణలో, నవభారత రాజ్యాంగ నిర్మాణం చేసి దేశ ప్రజలందరికి హక్కులు కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రాజకీయ నాయకుడి విగ్రహ కాళ్ళ కింద పెట్టిన , అధికారులు అయనకు మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని అవమానించారని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీ కృాఎష్ణ విమర్చించారు.మంగళవారం లక్డి కాపూల్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమ్మేవేశం లొ ఆయన మాట్లాడుతూ, బాబా సాహెబ్ విగ్రహన్ని ఎత్తులో ఏర్పాటు చేసి ఆయన కింద ఏ రాజకీయ పార్టీ నాయకుల బొమ్మలు పెట్టుకున్నా, తమకు అభ్యనంతరం లేదని, మాల మహానడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృా ఎష్ణ. స్పష్టం చేశారు. లేదంటే బహుజనులు అక్కడి రాజకీయ నాయకుని బొమ్మను తొలగిస్తా మని, ఆ స్థానం లో అంబేద్కర్ ను నిలబెడతమని పబ్బతి జి ఎచ్ ఎమ్ సి కమిషనర్, అధికా రులకు, తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కమిటీ ఎన్నిక..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు జరిగింది.15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు.సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది.మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసింది.ఈ సదస్సులో మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.కన్వీనర్ :సి సాయమ్మ కో కన్వీనర్స్-:నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, కవిత, జయలక్ష్మి, సావిత్రి, షాయిన్ బేగం
★కమిటీ సభ్యులు-:చంద్రమ్మ, మేరీ, నీరజ రెడ్డి, విజయలక్ష్మి, సంతోష, నిర్మల, సత్యమ్మ, లక్ష్మి, మంగమ్మ, భాను, ప్రియాంక, అనసూజా, ఎ లక్ష్మి, శారదా, మౌనిక, మనోహర, పద్మ, ఉషా, దీపిక ఎన్నికయ్యారు.

# ఆర్ కృష్ణయ్య ఉద్యమ ద్రోహాలపై బీసీ దర్బారు ఏర్పాటు చేస్తాం

- 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదించే బాధ్యత ఆర్ కృష్ణయ్య తీసుకోవాలి
- నాలుగు పార్టీలు మారిన ఘనత ఆర్ కృష్ణయ్యది
- ఆయా పార్టీల ప్లకార్డులను ప్రదర్శించిన నేతలు
- జాజుల శ్రీనివాస్ గౌడ్ ను విమర్శిస్తే సహించం
- క్షమాపణ చెప్పకుంటే, దందాలు బయటపెడతాం
- ఐక్య బీసీ సంఘాల నేతల హెచ్చరిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత నాలుగు దశాబ్దాలుగా బిసి నేతగా చెప్పుకుంటూ బీసీ ఉద్యమాలను తాకట్టు పెట్టి వ్యక్తిగతంగా పదవులు పొందిన ఘనత బిజెపి నాయకులు ఆర్ కృాఎష్ణయ్య కు దక్కుతుందని ఐక్య బీసీ సంఘాల నేతలు ఆరోపించారు . ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు ... దొంగే .. దొంగ దొంగ అన్నట్లు, బీసీ ఉద్యమాలను నిత్యం తాకట్టుపెట్టిన వారే బీసీల కోసం నిజాయితీగా పనిచేస్తున్న వారిని దొంగలుగా చిత్రీకరించాలని చూస్తున్నారని వారు అన్నారు. ఇప్పటివరకు టిడిపి, కాంగ్రెస్, వైసిపి ఇప్పుడు బిజెపి నాలుగు పార్టీలు మారి నాలుగు పదవులు లబ్ధి పొందిన ఆయన, ఇప్పుడు బీసీ వాదానికి నేనే పేటెంట్ అంటూ నీతులు వల్లించడం చాల సిగ్గు చేటన్నారుఎన్నికలు లేని సమయంలో బీసీలకు రాజ్యాధికారం రావాలని మాట్లాడడం, త్వరలోనే బీసీల రాజకీయ పార్టీ పెడుతున్నామని ప్రకటించడం, చివరికి ఎన్నికల నాడు అగ్రకుల పార్టీలను గెలిపించాలని పిలువునివ్వడం ఆయనకే చెల్లుతుందని వారు ఆరోపించారు. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, 2014 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, 2018 లో ఉత్తమకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, 2018 లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఊరూరా తిరుగుతూ, అనేక బహిరంగ సభలలో ప్రకటించిన కృాఎష్ణయ్యకు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వారు మండి పడ్డారు . ఆర్ కృాఎష్ణయ్య అంటే ఒకప్పుడు బీసీలకు గౌరవం ఉండేదని, ఎప్పుడైతే బీసీ ఉద్యమాన్ని రాజకీయ పార్టీల కాళ్ళ దగ్గర పెట్టి తనకోసం తన కుటుంబం కోసం వ్యక్తిగత పదవుల కోసం, తన స్వార్థం కోసం వ్యహరిస్తున్నాడో అప్పుడే బీసీ సమాజం ఆయనను మర్చిపోయిందని వారు గుర్తు చేశారు. నిజాయితీగా గత మూడు దశాబ్దాలుగా ఎత్తిన జెండా దించకుండా, బీసీ వాదంతో పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పై ఆర్ కృాఎష్ణయ్య తన అనుచరులను ఉసిగొలిపి అసభ్య పదజాలంతో వ్యక్తిగతంగా దూషించడం సిగ్గుచేటు అన్నారు. దీనితో గత్యంతరం లేక బీసీ సమాజానికి ఆర్ కృాఎష్ణయ్య చేస్తున్న ద్రోహాన్ని తప్పనిసరిగా బయట పెట్టవలసి వస్తుందని వారు అన్నారు .బీసీ నాయకునిగా చెప్పుకునే ఆయన ఇకనైనా తన అనుచరులతో అసంబంధమైన, బెదిరింపు ధోరణి తో ఇష్టం వచ్చినట్లు మాట్లాడించడం ఆపించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే త్వరలోనే హైదరాబాదు నగరంలో రాష్ట్రంలో ఉన్న బీసీ మేధావులు, కుల సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళ సబ్బండ కులాలతో కలిసి బీసీ దర్బార్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన చీకటి మాఫియా రాజకీయాలను, పుట్టిన ఊరిలో చేస్తున్న భూదందాలను, రాజకీయ అవసరాల కోసం రంగులు మారుస్తున్న ఆయన నైజాన్ని (పి పి టి) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమాజానికి వివరిస్తామని వారు హెచ్చరించారు .బీసీ జాతి కోసం రాజీ పడకుండా ,రాజకీయ అధికారమే లక్ష్యంగా పోరాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ జోలికి ఎవరు వచ్చినా బీసీ సమాజం తగిన బుద్ధి చెబుతుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రావులకోల్ నరేష్ ప్రజాపతి, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్, బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహ నాయక్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ గంగపుత్ర, నాయకులు నాగరాజు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## విజేతగా నిలిచిన కనపాక అభిషేక్‌ను అభినందించిన ఉప్పల

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఇబెర్డ్రోలా స్పానిష్ జూనియర్ ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్ విజేతగా నిలిచిన అభిషేక్ నీ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో సన్మానించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ మేడ్చల్ మల్కాజ్ గిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మెన్స్ సింగిల్స్ విజేతగా నిలిచిన అభిషేక్ నీ అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. అలాగే ఆయన కోచ్ మేడ్చల్ మల్కాజ్ గిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ వికాస్ హర్ష ని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. క్రీడాకారుల కు తను అన్ని విధాలా అధుకుంటాను అని ఆయన అన్నారు. కన్పాక అభిషేక్ మెన్స్ సింగిల్స్ లో విజేతగా నిలిచిన తర్వాత బ్యాడ్మింటన్ జాతీయ 20 వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు.



# జెఎన్టియులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : జేఎన్టీయూలో నెలకొన్న పలు సమస్యల పైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృాఎష్ణ, సందీప్ లతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యలు మెస్ సమస్యలను, బిబిఏ, ఎంబీఏ కోర్సులకు సంబంధించిన సమస్యలను అలాగే స్పోర్ట్స్ మెటీరియల్ పైన వీసీని కలవడం జరిగిందన్నారు. విసి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని సర్కులర్ జారీ చేసిన విధానం సరైనది కాదని విద్యార్థులకు సమస్యల మీద ప్రశ్నించే అవకాశాన్ని యూనివర్సిటీ వేదికల మీద తప్పకుండా కల్పించాలని విసి ని కోరితే రాజకీయపరమైన అంశాలు తప్ప విద్య రంగ సమస్యలపై ఆంక్షలు లేకుండా చూస్తామని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అనేక అంశాలపై విసి తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు..

# ఎంఎస్ ధోనీ సిగ్నేచర్ ఎడిషన్ ప్లాటినం ఆభరణాలు విడుదల



బంజారాహిల్స్ , మేజర్ న్యూస్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందర్భంగా, మెన్ ఆఫ్ ప్లాటినం ప్రత్యేకంగా ఎంఎస్ ధోనీ సిగ్నేచర్ ఎడిషన్ ఆభరణాలను విడుదల చేసింది. 95% స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించిన ఈ బ్రాస్లెట్, చైన్, రింగ్లు ధోనీ అసమానమైన వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ధోనీ సంతకం గల ఈ ప్రత్యేక కలెక్షన్ పట్టుదల, ధైర్యానికి సంకేతంగా నిలుస్తుంది. స్టేడియంలో గేమ్ చూడటానికి, లాంజ్లో మ్యాచ్ ఆస్వాదించేందుకు లేదా ప్రత్యేక స్క్రీనింగ్కు హాజరుకావడానికైనా, ఈ ప్లాటినం ఆభరణాలు గేమ్-డే లుక్కు కొత్త స్థాయికి తీసుకెళ్తాయి. ధోనీ మాట్లాడుతూ, ప్లాటినం అరుదైనది, బలమైనది, శాశ్వతమైనది. ఇది నాకు ఆత్మస్థైర్యానికి గుర్తుగా నిలుస్తుంది అని తెలిపారు. ప్లాటినం గ్రిడ్ బ్రాస్లెట్, మొమెంటమ్ బ్రాస్లెట్, క్యూబ్ ఫ్యూషన్ బ్రాస్లెట్, బోల్డ్ లింక్స్ బ్రాస్లెట్, హార్మనీ చైన్ వంటి ఈ కలెక్షన్ దేశవ్యాప్తంగా ప్రముఖ ఆభరణాల దుకాణాల్లో అందుబాటులో ఉంది.

# ప్రముఖ సంగీత విద్వాంసుడు ఉషాకాంత్ కన్నుమూత



బంజారాహిల్స్ , మేజర్ న్యూస్ : ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, గీత రచయిత ఉషాకాంత్ ఈరోజు మధ్యాహ్నం 12:40 గంటలకు పరమపదించారు. సాంస్కృాఎతిక రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన ఉషాకాంత్, అనేక కచేరీలు, సంగీత బ్యాలెట్లు, ఆల్బమ్లు ద్వారా సంగీతప్రపంచానికి ఎనలేని సేవలు అందించారు. శ్రీ దత్త గాథ, కల్యాణ రామం, గీత గోవిందం, ఆండాళ్ కళ్యాణం, సప్త చల సంకీర్తనలు వంటి ప్రసిద్ధ కచేరీలు ఆయన సృాఎష్టి. ఘంటసాల అవార్డు (2003), శివ గంగ, చలో-ఢిల్లీ వంటి ప్రాజెక్టులకు ఆయన ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. అంత్యక్రియలు మార్చి 26 ఉదయం జూబ్లీ హిల్స్ మహాప్రస్థానంలో జరుగనున్నాయి. ఆయన కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ (సీనియర్ కన్సల్టెంట్, అపోలో హాస్పిటల్స్), కోడలు డాక్టర్ సుశీల, అల్లుడు శ్రీ సుందర్ లక్ష్మణ్ (మహతి మ్యూజిక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్), కూతురు రాధికా లక్ష్మణ్ (గాయని), మనవరాలు రోహిణి (ఐటీ కన్సల్టెంట్, నర్తకి, గాయని), మనవడు శ్రీనిగమ్ (వైద్యుడు, గాయకుడు) ఉన్నారు.

# అసెంబ్లీ సమావేశాలనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం

## - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఈ అసెంబ్లీ సమావేశాలనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్, అసెంబ్లీ ఆవరణలో మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తోకలసి ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఎస్.బోస్, ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి కన్వీనర్ బి. వెంకటేశం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలసి వినతిపత్రం అందజేసి గత నెలలో జరిగిన చేర్చల్లో ఏప్రిల్ నెలలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్ల మంజూరు, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా అప్ ఏర్పాటు, స్కూల్ వ్యాన్లు, ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలు, ఇతర జిల్లాల ఆటో లను నిషేధించడం వంటి ప్రధాన డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీ లో సుమారు 48.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృఎష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృఎద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృఎషి చేస్తానని అన్నారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృఎద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ కొత్త ప్రచారం ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశ ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ఫామ్ ఫ్లిప్కార్ట్ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు వినూత్న ప్రచారాన్ని ప్రారంభించింది. ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్ పేరిట చమత్కారంతో కూడిన ఈ ప్రచారం ద్వారా వినియోగదారులకు ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, కూలర్లు వంటి చల్లదనపు ఉత్పత్తులను ఆకర్షణీయమైన డీల్స్తో అందుబాటులోకి తెచ్చింది. ఫ్లిప్కార్ట్ మార్కెటింగ్, మీడియా హెడ్ ప్రతీక్ శెట్టి మాట్లాడుతూ, ఈ ప్రచారం ద్వారా వినియోగదారులకు స్మార్ట్, విద్యుత్ ఆదా చేసే పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం. వేసవి వేడి కేవలం శారీరక అసౌకర్యాన్ని మాత్రమే కాకుండా, ప్రజల దినచర్యను, మనోవ్యాఖ్యను కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే, టాప్ బ్రాండ్లతో కలిసి, సరసమైన ధరలకు చల్లదనపు ఉత్పత్తులను అందించడానికి మా కూలింగ్ డేస్ ప్రత్యేకంగా రూపొందించాం అని తెలిపారు. ఫ్లిప్కార్ట్ ప్రచార వీడియోలు వేసవి వేడి వల్ల కలిగే ప్రతిదిన సమస్యలను హాస్యపూర్వకంగా చూపించాయి. కుటుంబ సభ్యులు, జంటలు, విద్యుత్ ఆదా చేసే పరికరాల ప్రాధాన్యత వంటి అంశాలను ఆధారంగా చేసుకుని ఈ ప్రచారాన్ని రూపొందించారు. ఈ ప్రకటనలు వినియోగదారులకు రుచికరంగా, ఆహ్లాదకరంగా అనిపించేలా ఉండేలా 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్వైడ్ రూపొందించింది. మార్చి 26-31 మధ్య కూలింగ్ డేస్ ఆఫర్లు ఫ్లిప్కార్ట్ కూలింగ్ డేస్ ఆఫర్లలో భాగంగా, వినియోగదారులకు రూ. 26,490 నుంచి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుంచి ఫ్యాన్లు, రూ. 3,999 నుంచి కూలర్లు లభ్యం కానున్నాయి. అంతేకాకుండా, నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, తక్షణ పొదుపు వంటి ప్రత్యేక ప్రయోజనాలు కూడా అందించనున్నారు. ఈ వేసవిలో, వేడిని అధిగమించేందుకు సులభమైన, సరసమైన, తెలివైన పరిష్కారాలను అందించేందుకు ఫ్లిప్కార్ట్ సిద్ధంగా ఉంది

# నాంపల్లి క్రిమినల్ కోర్టు న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తా....డి. వెంకటేష్

సోమాజిగూడ /మేజర్ న్యూస్: నాంపల్లి క్రిమినల్ కోర్టు లో పని చేస్తున్న న్యాయవాదుల అభివృఎద్ధికి శక్తి వంచన లేకుండా కృఎషి చేస్తానని నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీనియర్ న్యాయవాది డి.వెంకటేష్ తెలిపారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు తన మద్దతు దారులతో కలిసి వెళ్లి ఆయన ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయవాదులు విధులను నిర్వర్తించడం ఎన్నో సవాళ్లతో కుడిందని అన్నారు. నాంపల్లి కోర్టులో విధులు నిర్వర్తించే న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తనకు అవగాహన వుందని , వాటి పరిష్కారం కోసం తన స్వంత నిధులను ఖర్చు చేసి అయినా వాటి పరిష్కారం కోసం కృఎషి చేస్తానని, తన గెలువు తథ్యమని తనకు తన సహచర న్యాయవాదుల నుంచి వస్తున్న మద్దతే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత ప్రతి క్షణం న్యాయవాదుల కి అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. నామినేషన్



ప్రక్రియలో న్యాయవాదులు సీనియర్ న్యాయవాది , మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు గంప వెంకటేశం, దేవేందర్, లక్ష్మయ్య , హనీఫ్ ఖాన్, అమర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : . అభిలాష హెల్పిం గ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది సేవాస్ఫూర్తి మరియు స్వర్ణ నంది పురస్కారాలకు ఆహ్వానం పలుకుతున్నారు నిర్వాహకులు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉగాది సేవ స్ఫూర్తి అవార్డ్స్ / పవర్ ఆఫ్ ఉమెన్ పురస్కారం - 2025 కార్యక్రమం వనపర్తి జిల్లా లో ఘనంగా నిర్వహిం చనున్నారు. కార్యక్రమ నిర్వాహకులు: డాక్టర్ ఎస్. సరోజనమ్మ (అభిలాష హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. అవార్డుల వివరాలు- ఉగాది స్వర్ణ నంది అవార్డు ఇంటర్నేషనల్ సేవ స్ఫూర్తి పురస్కారం అందిస్తారు ప్రతిభ కలిగిన 64 మందికి పురస్కారాలు అందిస్తారు అవార్డ్స కోసం దరఖాస్తు చేసుకునేందుకు 28 మార్చి చివరి తేదీ వేదిక ఏప్రిల్ 5/ తరుణి బంకిట్ హాల్, సెకండ్ ఫ్లోర్ ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్, వనపర్తి లో అవార్డులు ఇస్తామన్నారు. వివరాలకు 6302908528 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# స్నాక్స్ అందజేత



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ' శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి న్యూ నల్లకుంట లోని ప్రభుత్వ పాఠశాలలో 60 మంది విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టారు. తమ సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి ఏదో ఒక చేయూత ఇవ్వడం జరుగుతోందని,నోట్ బుక్స్,సానిటరీ నాప్కిన్స్,వస్త్రాలు, అందచేయడమే కాక యాజమాన్యం కోరిక మేరకు తమ పరిధిలో చేయగలిగింది తప్పక చేస్తున్నమని అన్నారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు బాగా చదువుకోవాలని,ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు ఉంటాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ సుబ్బలక్ష్మి ఉపాధ్యాయులు,రమణ,చంద్ర శేఖర్,అరుణ పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పావని..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని ★సబర్మతి నగర్ బస్తి లో ఇటీవల ప్రారంభమైన నూతన మంచినీటి పైప్ లైన్ పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ ,బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్.వినయ్ కుమార్ గారు బిజెపి నేతలు,బస్తి వాసులతో కలిసి పర్యవేక్షించారు. పనులను త్వరగతిన పూర్తి చేయాలని, రానున్న రంజాన్ ఉగాది పండుగల లోపే బస్తివాసులకు మంచినీటి సరఫరా అందించేవిధంగా★ పనులు జరగాలని కార్పొరేటర్ కు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం ఉమేష్ నాయకులు డి.కుమార్, ఆనంద్ రావు,సాయి కుమార్,నీరజ్,మరియు బస్తి వాసులు నర్సింగ్ రావు,లక్ష్మణ్, ధనరాజ్,చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ఉత్సవ సమ్మేళనానికి 'మైనంపల్లి'కి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘు మల్కాజిగిరి నగర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున ఆదివారం సాయంకాలం గం 5.30 ని.లకు మల్కాజిగిరి పీవీ ఎన్ కాలనీ, తిరుమల గార్డెన్స్ లో నిర్వహించబోయే ఉగాది ఉత్సవ సమ్మేళనానికి హజరు కావాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనం పల్లి హన్మంత రావుని ఉత్సవ నిర్వాహకు లు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళ వారం కాంగ్రెస్ సీనియర్ నేత బి. మోహన రాజు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శివాజీ ప్రభాత్ శాఖ కార్యవహ సుభాష్ జీ, శాఖ ముఖ్య శిక్షక్ ప్రభాకర్ చారి, శాఖ ఘట నాయక్ సోనూ జైన్ తదితరులు మైనంపల్లి హన్మంతరావును తన నివాసంలో కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేశ్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్‌లో ఐఎస్ఎస్ స్కూల్లో అంతర్జాతీయ స్థాయి కేంబ్రిడ్జ్ ప్రైమరీ విద్య



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ సికింద్రాబాద్ (ఐఎస్ఎస్) మరియు క్రిమ్సన్ స్కూల్, 2025 జూన్ నుంచి మొదటి మరియు రెండవ తరగతుల విద్యార్థుల కోసం కేంబ్రిడ్జ్ ప్రైమరీ పాఠ్యక్రమాన్ని ప్రవేశపెట్టనుంది. 160కి పైగా దేశాల్లో అమలులో ఉన్న ఈ పాఠ్యక్రమం విశ్లేషణాత్మక ఆలోచన, సృఎజనాత్మకత, నైపుణ్యాల పెంపొందనకు సహాయపడుతుంది. క్రిమ్సన్ స్కూల్స్ సీఈఓ హుసేన్ దోహద్వాలా మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృఎద్ధికి అంతర్జాతీయ ప్రమాణాల కలిగిన విద్య అవసరమని, ఇది నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఆటల ఆధారిత ఉపాధి విధానాలతో, స్టెమ్, ప్రదర్శన కళలు, క్రీడల శిక్షణ ద్వారా విద్యార్థుల అనుభవాన్ని మెరుగుపరుస్తామని తెలిపారు. క్రిమ్సన్ సహ-సంస్థాపకుడు జస్మీత్ సింగ్ చాబ్రా, ఐఎస్ఎస్ పాఠశాల కేంబ్రిడ్జ్ ప్రైమరీ పాఠ్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయగలదని, ఇందుకు అవసరమైన అధ్యాపక శిక్షణ, మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృఎష్టి పెట్టినట్లు తెలిపారు. సాంకేతికత ఆధారిత తరగతులు, సైన్స్, పఠన, సృఎజనాత్మక అన్వేషణకు ప్రత్యేక ల్యాబ్లు రూపొందించినట్లు పేర్కొన్నారు. భద్రతపై ప్రత్యేక దృఎష్టి పెట్టి, సిసిటివి పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలు, పిల్లలకు అనుకూలమైన వసతులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థుల మానసిక, భావోద్వేగ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, సమస్య పరిష్కారం, భావోద్వేగ నియంత్రణ, నాయకత్వం, సామాజిక అవగాహన వంటి నైపుణ్యాలను అందించడం ద్వారా వారిలో దీర్ఘకాలిక సామర్థ్యాన్ని పెంపొందిస్తామని తెలిపారు.

# ఏఐసీ మహీంద్రాలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహణ




హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఏఐసీ మహీంద్రా, ఆల్-ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), మినిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ) సహకారంతో ఈనెల మార్చి 18 నుంచి 22వ తేదీ వరకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్డీపీ)ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వివిధ ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 50 మంది అధ్యాపకులు, ఇన్క్యుబేషన్ నిపుణులు హాజరయ్యారు. విద్యార్థుల ప్రాజెక్టులు, స్టార్టప్లకు ప్రోత్సహించడం, అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను కల్పించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఈ సందర్భంగా ఏఐసీ మహీంద్రా సీఈఓ ఇస్మాయిల్ అక్బానీ మాట్లాడుతూ అధ్యాపకులలో వ్యాపారతత్వాన్ని పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమన్నారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆధ్వర్యంలో సాగే ఆవిష్కరణలు, స్టార్టప్లకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన సాధనాలు, దృూఎష్టికోణాలను అధ్యాపకులకు అందించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సెషన్లు ప్రఖ్యాత అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు నిర్వహించారు. ముఖ్యంగా యోగేశ్ బ్రహ్మంకర్ (ఇన్నోవేషన్ డైరెక్టర్, ఎంఐసీ), ప్రొఫెసర్ ప్రసాద్ తీగలపల్లి (ప్రొఫెసర్, స్టూడెంట్ స్టార్టప్లు, ఐఐఎం ముంబై), యాసీన్ షరీఫ్ (ఎన్ఎస్ఆర్సీఈఎల్, ఐఐఎం, బెంగళ) ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భీమా రెడ్డి (మేనేజర్, ఎస్సీఆర్ఓ, ఏఐసీటీఈ, ఎంఓఈ ఇన్నోవేషన్ సెల్), డాక్టర్ అనాది పాండే (డీన్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్), డాక్టర్ రాజ్కుమార్ ఫటాటే (హెడ్, సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్), డాక్టర్ బీకే చక్రవర్తి (డీన్, స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్), శ్రీపర్ణ చౌదరి (ఇంక్యుబేషన్ మేనేజర్, కో-ఆర్డినేటర్) పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృూఎద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృూఎతంగా ప్రచారం చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళ వారం ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సర్వ సభ్య సమా వేశం ఆనంద్ బాగ్ పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఆనంద్ బాగ్ డివిజన్ లో అభి వృూఎద్ధి, సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమల వుతున్నాయని చెప్పారు. తాను నిరంతరం పార్టీ కార్యకర్త లకి అందుబాటులో ఉంటాన ని , ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే తన దృూఎష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, బికే శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూతన ఓటరు లిస్టు ప్రకారం ప్రతి ఓటర్ ను కలిసి



ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమేష్ సింగ్, నోరి.సత్యమూర్తి, అశోక్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం భక్త సమాజం వారిచే 29న ఉగాది పురస్కారాల ప్రదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ప్రముఖులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమాజం స్థాపక అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, కార్యదర్శి వి. సూర్యప్రకాష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. వనస్థలిపురం లోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వే ంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో సాయంత్రం 5.30 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పంచాంగ రచన నిపుణులు, ఉభయ తెలుగు రాష్ట్రాల సన్మాన గ్రహీత దేవులపల్లి పవనకు మార సిద్ధాంతి, ప్రముఖ సంగీత విద్వాంసురాలు, రాగా మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రీమతి పెనుమూడి పద్మజ కు ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి కవులు, క ళాకారులు, కాలనీ వాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత : బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రహదారిలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ప్రతి ఒక్కరు తమ నిత్య జీవితంలో కొంత సమయాన్ని దైవ సన్నిధి కోసం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్‌రెడ్డి, నరసింహ, విజయలక్ష్మి, దేవాలయ అధ్యక్షులు రామచంద్రం, ప్రధాన కార్యదర్శి శంకర్, శ్యాంసుందర్, శ్రీనివాస్, కోశాధికారి శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి మల్లేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి నర్సింహ్మా, లింగస్వామి, నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు కాలుష్యం తగ్గిస్తాయి : కార్పొరేటర్

సనత్ నగర్,మేజర్ న్యూస్: చెట్లు కాలుష్యం తగ్గిస్తాయని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. డివిజన్ లోని జెక్ కాలనీలోని సాయి దర్శిని టిఫిన్ సెంటర్ ఎదురుగా ఎస్వీఎస్ఎస్ నివాస్ సహకారంతో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను మంగళవారం నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెట్ల ద్వారా మనకు ఆక్సిజన్ లభిస్తుందన్నారు. అంతేకాకుండా పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను నాటాలని కోరారు. అంతే కాకుండా వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ఎస్ నివాస్ అపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ తిరుపతి రెడ్డి, కోశాధికారి సంపత్, జెక్ కాలని అధ్యక్షుడు డాక్టర్ మల్లీ ప్రసాద్, వెంకట్, చందు, సరాఫ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో వసంత రాత్రోత్సవములు

### 30 న ఉగాది పంచాంగం పఠన కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి 30 వతేదీ వరకు వసంత రాత్రోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి కార్యదర్శి పి.వి.కె సోమయాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 28వ తేదీ శుక్రవారం మాస శివరాత్రి కి ఉదయం 7 గంటలకు మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, చండీహోమం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 30 వ తేదీ ఆదివారం ఉగాది ప్రత్యేక పూజలు వసంత రాత్రోత్సవములు ప్రారంభమవు తాయని, సాయంత్రం 6 గంటలకు పంచాంగ పఠనం కార్యక్రమం ఉంటుందని భక్తులు పాల్గొని కార్యక్రమాలను వియవంతం చేయాలని ఆయన కోరారు. వివరాలకు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## 'ఉగాది' సమ్మేళనానికి మైనంపల్లికి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఉగాది పురస్కరించుకుని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ మల్కాజిగిరి నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉగాది సమ్మేళన కార్యక్ర మానికి హాజరు కావాలని నిర్వాహకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావుని ఆహ్వానించారు. మల్కాజిగిరి తిరుమల గార్డెన్స్ లో ఈ నెల 30వ తేది, ఆదివారం సాయంత్రం గం 5.30 ని.లకు నిర్వహించ నున్న ఉగాది ఉత్సవానికి తరలి రావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నేత బి.మోహనరాజు నేతృూఎత్వంలో ఆర్ఎస్ఎస్ శివాజీ ప్రభాత్ శాఖ కార్యవహ సుభాష్ జీ, శాఖ ముఖ్య శిక్షక్ ప్రభాకర్ చారి, శాఖ ఘట నాయక్ సోనూజైన్ తదితరులు మైనంపల్లి హన్మంత రావును కలిసి ఆహ్వానపత్రికను అందజేశా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు ఢిల్లీ జంతర్ మంతర్‌లో కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో కోసం ధూమ్ ధామ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేడు కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటో ముద్రణ కోరుతూ ధూమ్ దాం నిర్వహిస్తున్నామని అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ళ రామకృూఎష్ణ తెలిపారు. మంగళవారం ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సన్నాహక ధూంధామ్ ను నిర్వహించామని ఆయన అన్నారు. జంతర్ మంతర్ వద్ద జరిగే భారీ ధూమ్ ధామ్ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు తరలి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించిన నాడే ఆయనకు నిజమైన నివాళి దక్కుతుందని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు, వారికోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన కరెన్సీ నోటు పై ఆయన ఫోటో ముద్రించలేకపోవడం బాధాకరమని అన్నారు. గాంధీతో పాటు అంబేద్కర్ ఫోటో కూడా కరెన్సీ నోట్ పై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. లేకుంటే జాతీయస్థాయిలో ఉద్యమాన్ని మరింత ఉధృూఎతం చేస్తామని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.





గాంధీభవన్( ఇంద్ర భవన్ ) లో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి , కార్యక్రమం లో కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్

# పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం

## 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలి : జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత ఆర్థికాభివృాఎద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,సీఎం రేవంత్ రెడ్డి,మంతలు ఈ పథకం కోసం రూ. 6000 వేల కోట్లు కేటాయించారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన నల్లగండ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్లు.ఎస్) మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని,దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు జూన్ 2న ఆర్థిక సాయం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృాఎష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాప్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్, జయ,ప్రియదర్శిని, అనిత,దుర్గ, శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్, వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి,యాదయ్య గౌడ్,, నర్సింహ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఖాజా,శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృాఎష్ణ యాదవ్,కృాష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి, వెంకన్న, శంకర్, వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్



సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి, ఆదిత్య,రాంబాబు,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, సుధాకర్, యాదయ్య, సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్,హనుమంతు, నర్సింహ,అంజి, రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న, గణేష్ ,ప్రభు,బాబ్జి,హరి, మౌలానా,సర్దార్, నరేష్,అంజి, రవి,మల్లేష్,మహేష్,విష్ణు,కృాఎష్ణ,పభ్రాకర్,కృాఎష్ణ,సాజిద్,సయ్యద్ బాబా,భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు వెంటనే ఫిక్స్‌డ్ వేతనం18000/- చెల్లించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ కార్యదర్శి




కాప్రా:(మేజర్ న్యూస్) : కోటి కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ కార్యదర్శి జె.చంద్ర శేఖర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అక్రమ అరెస్టు ను నిరసిస్తూ మంగళవారం కుషాయిగూడ నుండి ఈసీఐఎల్ క్రాస్ రోడ్ వరకు కుషాయిగూడ పి హెచ్ సి యూనియన్ ఆధ్వర్యంలో భారీర్యాలీని నిర్వహించారు.అనంతరం అయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు.ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటుచేసిన చలో కమీషనరేట్ విజయవంతం అయ్యిందని అన్నారు.పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు హాజరై విజయవంతం చేశారని అన్నారు.ఆశ వర్కర్లను అరెస్టు చేసి వేసుకున్న దుస్తులు మార్చుకోవడానికి సమయం ఇవ్వకుండా పోలీస్ స్టేషన్ కి తరలించడం సిగ్గుచేటన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసనను పోలీసుకు కావాలనే అరెస్టు చేసిపోలీస్ స్టేషన్ కు తరలించారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని,దొరల పాలన తొలగించే,ప్రజాపాలన అని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్బంధాలే నేటికీ కొనసాగుతున్నాయని ఆరోపించారు.ఆశా కార్మికులకు ఫిక్స్ వేతనం అడగడం నేరమా ? కార్మికులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, యూనిఫామ్ ,పెన్షన్ ,కావాలని పని బారం తగ్గించాలని అడగడం నేరమేనా? అని సూటిగా ప్రశ్నించారు.ఇది ప్రజాస్వామ్యానికి హానికరమని, ఇదే విధానమే రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని, ఈ వైఖరి ప్రభుత్వాలు మార్చుకోకపోతే రాబోయే కాలంలో మూల్యం చెల్లించక తప్పదున్నారు. ఈ ర్యాలీలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాస్,జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృాఎష్ణన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకఇరాలు ప్రవీణ ,రాధా ,యాదమ్మ, లత, మమత,తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక: కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ

సనత్ నగర్,మేజర్ న్యూస్:పవిత్ర రంజాన్ మాసంలో మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తూ సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అశోక్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా డా.నీలిమ మాట్లాడుతూ, తెలంగాణ సర్వమత సమ్మేళనానికి నిలయమని, మత సామరస్యానికి రాష్ట్రం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఏ పండుగ అయినా తెలంగాణ ప్రజలు మతభే దాలను మరిచి, సామూహికంగా జరుపుకోవడం గొప్ప ఆనవాయితీ అని ఆమె అన్నారు.మంచి విలువలు ఎక్కడ ఉన్నా స్వీకరించాలి అనే సందేశాన్ని ప్రతి మతం అందిస్తుందని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ముస్లిం సోదర, సోదరీమణులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు.



# ఫీజులు కట్టాలని జీ స్కూల్ దౌర్జన్యం






హయత్ నగర్, మేజర్ న్యూస్: ఫీజులు కట్టాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకు వస్తూ జి స్కూల్ యాజమాన్యం దౌర్జన్యం చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మంగళవారం హయత్ నగర్ జీ స్కూల్ లో ఫీజు కట్టలేదని విద్యార్థులను తరగతి గదిలోకి పంపించకుండా స్కూల్ ఆవరణలో కూర్చోబెట్టారు. ఇటీవల నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్కు హాజరై ఫీజు గురించి వివరణ ఇచ్చుకున్నా విద్యార్థులను ఇలా ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని మంగళవారం స్కూల్ వద్ద తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల పేరెంట్స్ మాట్లాడుతూ ఇచ్చిన ఫీజులకు సరైన రిసిప్ట్ లు కూడా ఇవ్వరని, పుస్తకాలు సైతం వారి వద్దనే కొనాలనే ఆంక్షలు స్కూల్లో ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆయా పుస్త కాలకు కూడా వేలల్లో వసూలు చేస్తున్నారని, బయట కొంటే తక్కువ ధరకు లభిస్తాయని, బయట తెచ్చుకుంటామంటే ఒప్పుకోరని ఆరోపించారు. ఫీజుల విషయంలోనూ ప్రతిసారి ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందించడమే తమ లక్ష్యమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తన దృాఎష్టికి వచ్చిన నియోజకవర్గ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రంజాన్ ఘనంగా జరుపుకోండి : ఎమ్మెల్యే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రంజాన్ పండుగ పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మసీదులకు కేటాయించిన రూ 1 లక్ష చెక్ ను మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు, కాలనీ పెద్దలు హబీబుద్దీన్ కు అందజేశారు. రంజాన్ ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షౌకత్, సాథిక్, సాబేర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో తగ్గుతున్న సంతానసాఫల్య రేటు

● నోవా ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సంతాన సాఫల్య సదస్సు, ● ప్రభుత్వ వర్గాల్లోనూ ఆందోళన అండాల ఫ్రీజింగ్‌పై పెరుగుతున్న అవగాహన, ● పిల్లలను కనే అంశాన్ని ఆలస్యం చేయొద్దు






హైదరాబాద్,మేజర్ న్యూస్: తెలంగాణలో సంతానోత్పత్తి, సంతాన సాఫల్య రేటు గణనీయంగా పడిపోతోంది. ఇది వైద్య నిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా గర్భం దాల్చడం,పురుషుల్లో వంధ్యత్వం, జీవితం లో పెరుగుతున్న ఒత్తిడి లాంటి అంశాలు స్త్రీపురుషులలో సంతానరాహిత్య రేటు పెరగడానికి కారణం అవుతున్నాయి. ఈ సమస్యలపై చర్చించేందుకు, అసిస్టెడ్ రీపడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్టీ)లో ఆధునిక పరిణామాల గురించి తెలుసుకునేందుకు నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ, ద ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకలాజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని తాజ్ కృష్ణ హోటల్ లో సంతాన సాఫల్య సదస్సు నిర్వహించారు. నగరవ్యాప్తంగా ఉన్న గైనకాలజిస్టులు, ఫెర్టిలిటీ నిపుణులు సుమారు 500 మందికి పైగా దీనికి హాజరై, ఈ సమస్య లోతుల గురించి చర్చించారు. మారుతున్న తీరుతెన్నులు సంతానరాహిత్య కేసుల్లో తీరుతెన్నులు ఇటీవల మారుతున్నాయని బంజారాహిల్స్ నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీకి చెందిన సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ హిమదీప్తి తెలిపారు.ఒక దశాబ్దం క్రితం చాలావరకు పీసీఓడీ, ఎండోమెట్రియోసిస్ ఇన్ఫెక్షన్, అండాల సంఖ్య తగినంతగా లేకపోవడం కారణాలుగా ఉండేవి.కానీ ఇప్పుడు చాలామంది గర్భధారణను ఆలస్యం చేస్తున్నారు. మహిళలు 35-40 ఏళ్లు దాటాక గర్భధారణ ప్లాన్ చేసుకుంటున్నారు. కానీ, 35 ఏళ్లు దాటాక అండం నాణ్యత, అండాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోతాయి. అయితే, ఇప్పుడు చాలామంది ఎగ్ ఫ్రీజింగ్పై అవగాహన పెంచుకుంటున్నారు. మాకు ప్రతియేటా 50-100 విచారణలు దీనికోసం వస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం ఈ సంఖ్య చాలా నామమాత్రంగా ఉండేది. ఇప్పుడు పెళ్లికాని యువతులు కూడా ఎగ్ ఫ్రీజింగ్ గురించి తెలుసుకోవడానికి ముందుకొస్తున్నారు అని డాక్టర్ హిమదీప్తి తెలిపారు.

**పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం:** కూకట్పల్లి నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీకి చెందిన డాక్టర్ సరోజ కొప్పల మాట్లాడుతూ, పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతున్నా దాన్ని చాలా సందర్భాల్లో గుర్తించడం లేదు. వీర్యానికి సంబంధించిన అంశాలు గణనీయంగా పడిపోతున్నాయి. ఊబకాయం, ధూమపానం, మద్యపానం, ఇతర జీవనశైలి కారణాల వల్ల ఇలా జరుగుతోంది. నయం చేయగలిగే కారకాలను గుర్తిస్తే పురుషులకు పిల్లల విషయంలో ఇబ్బంది ఉండదు. వాళ్లలో వంధ్యత్వం ఇక నయం చేయలేనిదిగా మారినప్పుడు ఇక అసిస్టెడ్ రీపడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్టీ) అవసరం అవుతుంది అని తెలిపారు. 40 ఏళ్లు దాటిన తర్వాత పురుషుల్లో వీర్యం నాణ్యత అంతగా ఉండదని, అది పిల్లల ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుందని ఆమె సూచించారు. వీర్యంలో అసాధారణతలు ఉన్నాయంటే ఏవో వ్యాధులు ఉన్నట్లు కూడా గుర్తించాలని చెప్పారు. కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ)లో పాల్గొన్న సంతానసాఫల్య నిపుణులంతా కూడా పిల్లలను కనే విషయాన్ని ఆలస్యం చేయకూడదని నొక్కి చెప్పారు. ఒకవేళ పిల్లలు ఆలస్యంగా కావాలనుకుంటే ముందుగానే పురుషులు, మహిళలు తమ వీర్యం, అండాలను ఫ్రీజ్ చేయించుకోవాలి. ఇద్దరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని, సంతానోత్పత్తి స్క్రీనింగ్ చేయించుకోవాలని, గర్భధారణలో ఇబ్బందులు ఎదురైతే త్వరగా వైద్యుల సలహా తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, ఎఫ్ఐజీఓ కోశాధికారి డాక్టర్ శాంత కుమారి, ఓజిఎస్ఎచ్ (ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కార్యదర్శి డాక్టర్ మంజుల రావు హాజరయ్యారు. నోవా ఐవీఫ్ ఫెర్టిలిటీ హైదరాబాద్లోని ఇతర ముఖ్య సంతానోత్పత్తి నిపుణులు బంజారా హిల్స్కు చెందిన డాక్టర్ దుర్గా వైట్ల, ఎల్బి నగర్కు చెందిన డాక్టర్ దివ్య రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనను వ్యాప్తి చేయడానికి, అత్యాధునిక సంతానసాఫల్య చికిత్సలు అందించడానికి నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కట్టుబడి ఉంది. వంధ్యత్వానికి చికిత్సలలో తాజా పరిణామాలు, సమస్యలు, పరిష్కారాలపై చర్చించేందుకు ఈ రంగంలోని నిపుణులందరినీ ఒకచోటకు తీసుకురావడంలో ఈ సీఎంఈ ఒక మంచి ముందడుగు.

# మరణించిన పోలీసు కుటుంబాలకు భద్రత నుండి ఆర్థిక సాయం







హయత్ నగర్, మేనేజర్ న్యూస్: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ హరీష్ బాబు, ప్రమాదవశాత్తు చనిపోయిన పెద్ద అంబర్పేట్ హెడ్క్వార్టర్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకి సిపి సుధీర్ బాబు ఎల్బీనగర్ ఆఫీసులో భద్రత చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల యోగక్షేమాలను సిపి అడిగి తెలుసుకు న్నారు. పింఛన్ తొందరగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశా లు ఇచ్చారు. కార్యక్రమంలో రాచకొండ అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ భద్రారెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

# హయత్ నగర్ ఆర్టీసీ డిపో-1 లో నీటి సంరక్షణపై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఆర్టీసీ డిపో 1 లో మంగళవారం అగ్ని ప్రమాదాల నివారణ, నీటి వనరుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఎలా ప్రవర్తించాలి అనే విధానం బై శిక్షణ ఇచ్చారు. నీటిని వృథా చేయకుండా తగినంత మోతాదులో ఎలా వాడుకోవాలో సంరక్షణ చర్యలు ఎలా చేపట్టాలి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఎస్ఈని కలిసిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్, వనస్థలిపురంలో ఉన్న విద్యుత్ శాఖ సరూర్నగర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) మాధవ్ రెడ్డిని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి వేసవి కాలం దృష్ట్యా డివిజన్లోని సమస్యలు వివరించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని హయత్ నగర్లోనీ శ్రీసాయి గణపతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించుకున్న కమిటీ హాల్ లోనికి రాకపోకలకు, రోడ్డుపై ప్రయాణించే వారికి చాలా ఇబ్బందికరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని మరొక చోటుకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ లోని శివారు ప్రాంతమైన మదర్ డైరీ వెనకాల నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం శ్రీ కృష్ణ నగర్ కాలనీలో దాదాపు 30 నుండి 50 వరకు ఇల్లు నిర్మించుకున్నారని ఒక ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వేసవికాలం కావడంతో లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని వెంటనే మరొక కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలనివిజ్ఞప్తి చేశారు. దీనికి సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి సమస్యను అతి తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏ డి ఈ విజయ భాస్కర్ గారు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శోభయాత్రకు అనుమతికోసం నగర పోలీస్ కమిషనర్‌ను కలిసిన సమితి నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఏప్రిల్,6వ తేదిన జరిగే శ్రీరామ నవమి శోభయాత్రకు తగిన అనుమతిని ఇవ్వాలంటూ మంగళవారం భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి చైర్మన్ డా. భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి,కరోడిమల్ నర్సింహా ,మెట్టు వైకుంఠం,మహేంద్ర వ్యాస్,శ్రీరామ్ వ్యాస్, ఎం. రామారాజు,నారాయణ్ శారద,పరమేశ్వరిసింగ్,ఆనంద్‌సింగ్‌ల ప్రతినిధి బృందం ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి దరఖాస్తు పత్రాన్ని అందజేశారు.

## బాధితురాలుకు వైద్య చికిత్స చేయిస్తా : మైనంపల్లి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పుష్పలత అనారోగ్యంతో బాధపడుతుంది. సమాచారం తెలుసుకొన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు మంగళవారం బాధితురాలు నివాసానికి వెళ్లి, ఆమెను పరామర్శించారుబాధితురాలుకు ధైర్యం చెప్పారు. అవసరమైతే తన సొంత డబ్బులతో వైద్య చికిత్స చేయిస్తానని, ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారం అందచేస్తానని మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బి. మోహ న్ రాజ, బికె శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ రామచందర్, కొమురయ్య, ఫరీద్ రాందాస్, సంతోష్ ముదిరాజ్, కనక లక్ష్మి, స్వీటీ, యాదగిరి, ఇస్తారి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## తాగొచ్చావా అని భార్య కోపంతో అడిగినందుకు...

# ఇంట్లో నుంచి వెళ్లిపోయిన భర్త

### కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న పోలీసులు

శేరిలింగంపల్లి, మేజర్‌న్యూస్ : తాగొచ్చావా అని భార్య, కూతురు అడిగినందుకు కోపంతో ఇంట్లో నుండి ఓ వ్యక్తి వెళ్లి ఘటన మియాపూర్ పోలీసులు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీంతో కంగారుపడిపోయిన భార్య మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ నగర్ పి బ్లాక్లో బానోతు శ్రీను అనే వ్యక్తి తన భార్య, కూతురుతో నివసిస్తున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే ఈ నెల 23వ తేదీన కూడా కూలీ పని ముగించుకుని సాయంత్రం 7 గంటల ప్రాంతంలో బానోతు శ్రీను ఇంటికి వచ్చాడు. అయితే వచ్చేప్పుడు మద్యం సేవించి రావడంతో శ్రీను భార్య లలిత, కూతురు అతన్ని మందలించారు. వారి మధ్య వాగ్వాదం కూడా జరిగింది.దీంతో ఆగ్రహానికి గురైన బానోతు శ్రీను రాత్ర 11 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబసభ్యులు ఎంత బతిమిలాడినా వినిపించుకోకుండా బయటకు వెళ్లాడు. తెల్లారి వస్తాడేమో అనుకుంటే ఆ రోజు కూడా ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడిన కుటుంబసభ్యులు శ్రీను కోసం బంధువులు, తెలిసిన వారిని ఆరా తీశారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో కంగారుపడి మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. బానోతు శ్రీను 5.1 అడుగుల ఎత్తు, ఎరువు రంగు శరీర ఛాయ ఉంటాడని.. కనిపించకుండా పోయినప్పుడు నలువు రంగు



ప్యాంట్, గోధుమ రంగు షర్ట్ ధరించి ఉన్నాడని అతని కుటుంబసభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలుగు, హిందీ, లంబాడా భాషలు మాట్లాడతాడని తెలిపారు.

## న్యాయవాది ఇజ్రాయేల్ హత్యపై న్యాయవాదుల విధుల బహిష్కరణ అసెంబ్లీ ముట్టడికి యత్నం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రెండు రోజులు క్రితం సంతోష్ నగర్ - న్యూ మారుతి నగర్ కాలనీలో న్యాయవాది ఇజ్రాయేల్ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన ఘటనకు నిరసనగా, నాంపల్లి క్రిమినల్ కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. న్యాయవాదులపై వరుస దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వాల అలసత్వంపై ఆగ్రహం.....** ఇలాంటి దాడులు గతంలో కూడా చోటుచేసుకున్నప్పటికీ, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని న్యాయవాదులు ఆరోపించారు. 2021లో మంథని ప్రాంతంలో వామనరావు దంపతుల హత్యను గుర్తుచేసిన వారు, అప్పటి ఘటనకు ఇప్పటికీ పూర్తి న్యాయం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రత్యేక చట్టాల కోసం డిమాండ్....** నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదులు తమ ప్రాణ భయంతో విధులు నిర్వహించే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. న్యాయవ్యవస్థ సమర్థంగా పని చేయాలంటే న్యాయవాదులకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

**అసెంబ్లీ ముట్టడికి యత్నం ఉద్రిక్తం ...అరెస్టులు** నిరసన అనంతరం న్యాయవాదులు అసెంబ్లీ ముట్టడికి యత్నించగా, పోలీసులు వారిని అడ్డుకుని నాంపల్లి , కంచన్ భాగ్ , అంబర్ పేట పోలీస్ స్టేషన్ లకు తరించారు.. అరెస్టు చేయబడిన వారిలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా రెడ్డి , సీనియర్ న్యాయవాది ఎల్. ప్రభాకర్, మాజీ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంప వెంకటేశం, డి. వెంకటేష్, రవికిషోర్, జక్కుల లక్ష్మణ్ , హనీఫ్ ఖాన్, అమర్ గుప్త, రమణ , అశ్విన్ కుమార్ తదితరులు ఉన్నారు. **భవిష్యత్ కార్యాచరణ...** ఇలాంటి దాడులు వునరావృాఎతం కాకుండా ఉండేందుకు న్యాయవాదులు తమ ఆందోళనలను మరింత ఉధ్ధృాఎతం చేయాలని నిర్ణయించారు. తగిన రక్షణ చర్యలు తీసుకునే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## చందానగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి : కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని భవానీపురం కాలనీ,చందానగర్ కనీస సౌకర్యాలు రోడ్లు, డ్రైనేజీ, నాళా నిర్మాణం, పార్కుల అభివృాఎద్ధి చేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి కార్యాలయంలో వారి వ్యక్తిగత సహాయకులు విక్రంకి జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం కాలనీ అసోసియేషన్ సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీ కార్యాలయం నుండి హామీ ఇచ్చారని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టి.రఘునాథ్ రెడ్డి,కె.లక్ష్మారెడ్డి,ఏ.పర్వత రెడ్డి,కె.సందీప్ రెడ్డి,కె.వి.రాఘవులు,కె .పక్రాష్ రెడ్డి,దయాకర్ రెడ్డి,విజయ సారధి,జె.శివన్న తదితరులు ఉన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డి ఆధ్వర్యంలో డబల్ బెడ్రూమ్ వాసులతో కమిషనర్ ను కలిసి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యాలయ ముందు గల డబల్ బెడ్ రూమ్ 3,5,8 బ్లాక్ల నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాలతో ఎంపీ లాడ్స్ నిధులతో పంపు సెట్లతో కూడిన 3 బోర్లు కలెక్టర్ నుండి శాంక్షన్ రావడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ని కలిసి కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని దయచేసి వెంటనే వర్క్ ఆర్డర్ ఇచ్చి బోర్లు వేయించ గలరని



కమిషనర్ ని కోరడం జరిగింది. గత ఫిబ్రవరి 17 న కాలనీ వాసులు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డిని కలిసి మంచినీటి సమస్య తీవ్రత గురించి తెలియజేయడం జరిగింది. ఈ సమస్య వెంటనే ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకవెళితే ఎంపీ మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఎన్ని చోట్ల డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఉన్నాయి. ఎక్కడెక్కడ నీళ్లు ఇతర సమస్యలు ఉన్నాయో సమాచారం సేకరించమని సహాయకులను ఆదేశించడం జరిగింది. గండి మైసమ్మలో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నందు బోర్లు మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు గణేష్, నాగమణి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ద్వైవార్షిక ఎన్నికలు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు
### -కేంద్ర ఎన్నికల కమిషన్ అండర్ సెక్రెటరి తనూజ్‌కుమారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ శాసన మండలిలో వచ్చే మే,1వ తేదిన ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు పదవీ కాలం ముగియనుండడంతో హైదరాబాద్ స్థానిక అధికారుల నియోజకవర్గంనుంచి ఏమ్మెల్సీకు ద్వై వార్షిక ఏన్నికలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కేంద్ర ఏన్నికల కమీషన్ అండర్ సెక్రెటరి తనూజ్ కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఏన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 28వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుందని,నామినేషన్లు వేసేందుకు ఏప్రిల్,4వ తేది చివరితేదిఅని,నామినేషన్ల పరిశీలన ఏప్రిల్,7వ తేదిన ఉంటుందన్నారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ గడువ ఏప్రిల్,9వ తేదిన అని,పోలింగ్ నిర్వహణ,ఏప్రిల్,23వ తేదినఅని, పోలింగ్ నిర్వహణను ఆరోజు ఉదయం 8.00 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలవరకు ఉంటుందని, ఏప్రిల్,25వ తేదిన ఓట్ల లేక్కింపు ఉంటుందని, ఏన్నికల ముగింపు ప్రక్రియ ఏప్రిల్,29వ తేదివరకు ఉంటుందని,ఈ ఏన్నికలకు సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను తక్షణమే అమలులోకి వస్తుందని ఆమె చెప్పారు.

## నేడు మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా-ఏ. వందన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించేందుకుగాను ప్రత్యేకంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో మార్చి,26వ తేదిన నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. వందన ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాకు వై.ఎస్.ఎఫ్.స్కిల్స్ కంపెనీల్లో 100 ఖాళీలకు గాను ఉదయం 10.00 గంటలనుంచి జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 8వ తరగతినుంచి 10వ తరగతివరకు పాస్ లేదా ఫెయిల్,ఐ.టి.ఐ.,డిగ్రీ,విద్యా అర్హతగల అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతల సర్టిఫికేట్లతో జాబ్ మేళాకు హాజరు కావాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు ఎంప్లాయిమెంట్ వెబ్‌సైట్‌ను లేదా ఫోన్ 8328428933 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి
### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ బడ్జెట్ 2025 -26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతామని అన్నారు.

## అభివృద్ధికి నోచుకోని శ్రీరామ కాలనీ

జల్ పల్లి, మేజర్ న్యూస్ :మహానగరం చుట్టూ ఉన్న శివారు ప్రాంతాలు దినదినాన అభివృద్ధి చెందుతున్నాయి. కానీ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాత్రం అందుకు భిన్నంగా అభివృద్ధికి నోచుకోవడం లేదని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు బీజేవైఎం నాయకులు. శ్రీరామ కాలనీలో అనేక సమస్యలు తిష్ట వేశాయని, అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీరామ కాలనీ ఉందని తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీలో అధిక శాతం ఇంటి పన్నులు చెల్లించేది శ్రీరామ కాలనీ ప్రజలేనేనని, కానీ అధికారులు మాత్రం ఇక్కడి సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇరుకు రోడ్లతో ప్రజలు ప్రయాణానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అందేలా శ్రీరాములుకు తెలిపారు. శ్రీరామ కాలనీ సమస్యలపై అధికారులను ప్రశ్నించి, అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ హరికృష్ణ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గౌర మురళి, సుమిత్, బీజేవైఎం కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.